క్లుప్తంగా

పట్టభద్రులు ఓటును నమోదు చేయించుకోవాలి



ఆర్మూర్: ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ (పట్టభద్రుల) ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గం పరిధిలోని పట్టభద్రులు తమ ఓటును నమోదు చేయించుకోవాలని బీజేపీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ జెస్సు అనిల్ సూచించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు నమోదు కార్యక్రమం ఈనెల 3నుంచి ప్రారంభం అవుతోందన్నారు. అనంతరం ఆర్మూర్ కన్వీనర్‌గా కిరణ్ కుమార్, సహ కన్వీనర్‌గా కలిగోట ప్రశాంత్, ఆర్మూర్ రూరల్ కన్వీనర్‌గా అతి రెడ్డి శోభన్, సహకన్వీనర్‌గా శృంగారం నరేష్‌చారి, ఆలూర్ మండల కన్వీనర్‌గా గంగాధర్, మాక్లూర్ కన్వీనర్‌గా రాజశేఖర్ రాథోడ్, నందిపేట కన్వీనర్‌గా నాగ సురేష్, డొంకేశ్వర్ మండల కన్వీనర్‌గా శివరాత్రి నవీన్‌లను నియమించారు. రోహిత్‌రెడ్డి, పులి యుగంధర్, బాశెట్టి రాజ్‌కుమార్, ఉదయ్‌గౌడ్, సతీష్ బబ్లు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

పెర్కిట్(ఆర్మూర్): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు ఆలూర్‌లో మంగళవారం బీడీ కార్మికులకు రూ.4,016 పింఛన్ అందించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు తూర్పాటి శ్రీనివాస్, నజీర్, మనోజ్, శ్రీలత, రోజా, రవళి, కావేరి, జ్యోతి కార్మికులు పాల్గొన్నారు.

మామిడిపల్లికి చేరిన ట్రాన్స్‌ఫార్మర్

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్‌తో పాటు మామిడిపల్లి, పెర్కిట్ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్‌శాఖ అధికారులు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనున్నారు. ఈమేరకు ప్రభుత్వం రూ.80లక్షల విలువ గల 5.1 మెగా వాట్ల సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మామిడిపల్లి సబ్ స్టేషన్‌కు మంజూరు చేయగా మంగళవారం సబ్ స్టేషన్‌కు చేరుకుంది. రెండు రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్ సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేయనున్నట్లు డీఈఈ హరిచంద్ర నాయక్ తెలిపారు. ఏడీఈలు రాజేశ్వర్, నటరాజ్, ఏఈలు ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు డ్రెస్‌కోడ్ తప్పనిసరి



బోధన్ టౌన్(బోధన్): ఆటో డ్రైవర్ తప్పనిసరిగా డ్రెస్‌కోడ్ పాటించాలని ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ అన్నారు. బోధన్‌లో మంగళవారం ఆయన ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆటోలకు తప్పనిసరిగా టాప్ నెంబర్లు ఉండేలా చూసుకోవాలని, నిబంధలకు విరుద్ధంగా ఆటోలు నడిపిస్తే ర్యలు తప్పవన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బాల్కొండ: సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ ఒక ప్రకటలో తెలిపారు. గత నెలలో కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సైబర్ మోసానికి గురికాగా రూ.1లక్ష 14వేలు పోగొట్టుకున్నాడన్నారు. కానీ సైబర్ క్రైం పోర్టల్ ద్వారా తీవ్రంగా ప్రయత్నించి పోగొట్టుకున్న నగదు తిరిగి బాధిత వ్యక్తి ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. ఇందుకు కృషి చేసిన కానిస్టేబుల్ సాగర్‌ను అభినందించారు.

సమయ పాలన పాటించాలి



బాల్కొండ: వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ అన్నారు. మండలంలోని కిసాన్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం వారు తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న మందులు, ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ పరిదిలో అధికంగా వ్యాధులు ప్రబలుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, వైద్యాధికారిణి స్రవంతి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

బైక్ చోరీ.. రికవరీ

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో బైక్ చోరీ కాగా రికవరీ చేసినట్లు అందించినట్లు సీఐ వెంకట నారాయణ మంగళవారం తెలిపా రు. గత నెల 30న వీక్లీ మార్కెట్‌లోగల హైటెక్ బార్ ఎదుట కొండల్వాడి శంకర్ అనేవ్యక్తి తన బైక్‌ను పార్కింగ్ చేయగా గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. సీసీ టీవీ పుటేజీలను పరిశీలించగా హబ్బు, గౌస్‌లను అదుపులోకి తీసుకొని విచారించి, వారి వద్ద నుంచి బైక్‌ను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.



సాలూరలో దుర్గామాత వేషధారణలో విద్యార్థినులు



పోతంగల్ జెడ్పీ హైస్కూల్‌లో..



ఆజామ్ గంజ్ పాఠశాలలో..

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..

ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడారు. అనంతరం స్థానిక చెరువులు, కుంటలలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



జానకంపేట్‌లోనిశ్రీ స్వరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో..



రెంజల్ హైస్కూల్‌లో..



బోధన్‌లోని విజయసాయి పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు



ఆర్మూర్‌లోని లోటస్ స్మార్ట్ పాఠశాలలో..



బొప్పాపూర్ పాఠశాలలో..



బాల్కొండ మోడల్ పాఠశాలలో..



పచ్చలనడ్కుడ ప్రైమరీస్కూలులో..



నవీపేటలో జెడ్పీహెచ్ఎస్‌లో..



శివతండా ప్రాథమిక పాఠశాలలో..



సాలూరలోని వాగ్దేవి పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు



శ్రీ భాషిత స్కూల్‌లో..



డొంకేశ్వర్ జెడ్పీహెచ్ఎస్‌లో..



తొండాకూర్ ఎస్ఎస్‌వీ పాఠశాలలో..



బాల్కొండలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఆర్మూర్ సుందరీకరణకు కృషిచేయాలి



ఆర్మూర్‌లో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణ సుందరీకరణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యాక్రమంలో భాగంగా మున్సిపల్ ఉద్యోగలతో ఆయన స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూ డాలని, కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రంగా ఉండేవిధంగా చూడాలన్నారు. మున్సిపల్ డీఈ భూమేష్, మేనేజర్ హయూమ్, సానిటరి ఎస్సై గజానంద్, సిబ్బంది పాల్గొన్నారు.

నందిపేట్‌లో..

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను నిర్వహించారు. బ్యాంకు ఆవరణలో మేనేజర్ రాధ, సిబ్బంది మొక్కలు నాటారు.

ఏఈవోల నిరసన



వేల్పూర్: పంటల డిజిటల్ సర్వేను తీవ్రంగా నిరసిస్తూ మండల ఏఈవోలు మంగళవారం రైతువేదిక వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించాలంటే చాలా పెద్ద మొత్తంలో మ్యాన్ పవర్ అవసరమవుతుందని పేర్కొన్నారు. ఒక వ్యక్తి సర్వే చేయాలంటే సుమారు 15 నెలలు పండుతుందన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలంగాణాలో కూడా అనుసరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఈవోలు తిరుమల, స్నేహశ్రీ,ప్రశాంత్, షబ్బీర్, సాయిరాం పాల్గొన్నారు.

నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలి





రెంజల్‌లో మాట్లాడుతున్న రాజేంద్రకుమార్.. బాల్కొండలో సర్టిఫికెట్లతో వాటర్‌మన్లు

రెంజల్(బోధన్): గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని మిషన్ భగీరథ ఎస్ఈ రాజేంద్రకుమార్ నీటి సహాయకులకు సూచించారు. రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని నీటి సహాయకులకు నిర్వహించిన నాలుగు రోజుల శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎస్ఈ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు ఏ చిన్న తాగు నీటి సమస్య వచ్చినా ఇబ్బందులు పడకుండా వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అనంతరం శిక్షన పొందిన నీటి సహాయకులకు సర్టిఫికెట్లను అందించారు. ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఈఈ మున్నినాయక్, ఏఈ గబ్బర్‌సింగ్, ఎంపీవో రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ: మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన మిషన్ భగీరథ వాటర్‌మెన్‌ల శిక్షణ తరగతులు మంగళవారం ముగిసాయి. కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ అమీర్‌ఖాన్ పాల్గొని, మాట్లాడారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వాటర్‌మెన్‌లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఏఈలు బస్వారాజ్, సమీర్ పాల్గొన్నారు.

సోయా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- పలు గ్రామాల్లో పర్యటన



సాలూరలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్: ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన సోయా పంటకు మద్దతు ధర కల్పించేందుకు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో సోయా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి అన్నారు. సాలూర మండలంలోని సాలూర, ఖాజాపూర్, హున్సా, మందర్న గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించి, రైతులు ఆరబెట్టిన సోయాను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి పంట దిగుబడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. పలు గ్రామాల్లో వరి కోతలు ఊపందుకోగా, పచ్చి ధాన్యాన్ని క్వింటాలు రూ.2300లకు వ్యాపారులకు అమ్ముకుంటున్నారని ప్రస్తావిస్తూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభిస్తామని పేర్కొన్నారు. హున్సా గ్రామంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఏవో వాజీద్ హుస్సేన్, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్, మాజీ ఎమ్మెల్సీ అర్కెల నర్సాల రెడ్డి, సొసైటీ చైర్మన్లు అల్లె జనార్దన్, మందర్న రవి, నాయకులు నాగేశ్వర్‌రావు, అల్లె రమేష్, బాజే గంగారాం, ఖాజాపూర్ అశోక్ పాల్గొన్నారు.



హున్సా గ్రామంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని సన్మానిస్తున్న రైతులు, కాంగ్రెస్ నాయకులు

ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి..

ఎడపల్లి(బోధన్): ప్రతి ఒక్కరూ దైవభక్తితో పాటు ఎదుటి వారిపై ప్రేమ అభిమానాలు ఉండాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వర శర్మ, బిల్ల రామ్మోహన్, రజిత ఎల్లయ్య యాదవ్, భాస్కర్ రెడ్డి, అంతిరెడ్డి రాజురెడ్డి ఉన్నారు.

సంక్షిప్తం

వృద్ధులకు ఆటల పోటీలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు వివిధ ఆటలపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, సభ్యులు ద్యాగ ఉదయ్, విజయానంద్, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్టాపూర్‌లో వైద్య శిబిరం

బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో పీహెచ్‌సీ కిసాన్‌నగర్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యురాలు స్రవంతి పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. గిరిబాబు, అధికారి మురళి పాల్గొన్నారు.

బాల్కొండ కళాశాలలో ఫ్రెషర్స్ డే

బాల్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఐఈవో రవికుమార్ హాజరై, మాట్లాడారు. అనంతరం ఆయనను అధ్యాపకులు సన్మానించారు. ప్రిన్సిపాల్ రజీయొద్దీన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

పెర్కిట్(ఆర్మూర్): పీసీసీ చైర్మన్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మంగళవారం హైదరాబాద్‌లో ఆర్మూర్ మండల గౌడ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు దేగాం యాదాగౌడ్, లింగంగౌడ్, సుభాష్‌గౌడ్, రామగౌడ్, రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, హరిప్రసాద్‌గౌడ్, లక్ష్మీ నారాగౌడ్ ఉన్నారు.

విరాళం అందజేత

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని మంథనివాడలో నిర్మిస్తున్న దుర్గామాత మండప నిర్మాణానికి మంగళవారం స్థానికుడు గాండ్ల సంతోష్ రూ.11వేలు విరాళం అందజేశారు. దుర్గామాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బహిరంగసభకు తరలి రావాలి

నందిపేట్(ఆర్మూర్): పీసీసీ అధ్యక్షుడు ఈ నెల 4న జిల్లాకు రానున్న సందర్భంగా జిల్లాకేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలని మండల పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్ కోరారు. నందిపేటలో మంగళవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు గొజ్జి రాజేందర్, మాన్పూర్ భూమేష్, సిలిండర్ లింగం, జితెందర్, దేవిదాస్, లక్ష్మి నారాయణ, బలిజ శంకర్, గోజూర్ అరుణ్, గంగయ్య, బ్యాగరి జీవన్, నవీన్, మేరశ్రీను,, తుక్కన్న, మేకల గంగారెడ్డి హైమద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని మినిమి హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్ తెలిపారు. మంగళవారం విద్యార్థులను ఉపాధ్యాయులు, యాజమాన్యం అభినందించారు. హెచ్ఎం కృష్ణచైతన్య, పీఈటీ సంజీవ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కమ్మర్‌పల్లి: మండలంలోని హాసకొత్తూర్‌లో పలు బాధిత కుటుంబాలను మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి పరామర్శించారు. నాయకులు నర్సయ్య, రేవతి గంగారాం, తెడ్డు రమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

వేల్పూర్: మండలంలోని పడగల్ నూతన వీడీసీ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ప్రతినిధులుగా పాక్‌పట్ల గంగారెడ్డి, జక్కుల రాజేశ్వర్, సాయన్న, మాడవేడి గంగాకిషన్, చెండి రాములు ఎన్నికయ్యారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఆర్మూర్‌టౌన్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని నూతన ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఏసీపీని మంగళవారం సామాజిక సేవకుడు తులసి పట్వారి మార్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్టిఫికెట్ ప్రదానం

ఎడపల్లి(బోధన్): మండలంలోని ఏఆర్‌పీ క్యాంప్‌కు చెందిన పాపగాని వినోద్ కుమార్ గౌడ్ ఇటీవల మోటివేషనల్ స్పీకర్‌గా ట్రైనర్‌గా ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఆయనకు మంగళవారం హైదరాబాద్‌లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సర్టిఫికెట్‌ను సినీనటుడు కేవీ ప్రదీప్ అందజేశారు.

గురుకుల విద్యార్థికి ఎంబీబీఎస్ సీటు

ఎడపల్లి(బోధన్): మండల కేంద్రంలోని టీజీఆర్ఎస్ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని నిఖితకు నీట్‌లో ర్యాంక్ రావడంతో ఎంబీబీఎస్ సీటు లభించినట్లు ప్రిన్సిపాల్ గంగాశంకర్‌ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు వైద్యకళాశాలలో సీటు లభించినట్లు చెప్పారు. నిఖితను కళాశాల సిబ్బంది అభినందించారు.

డీఎస్సీ ర్యాంకర్‌కు సన్మానం

బోధన్: డీఎస్సీ ఫలితాల్లో సాలూరకు చెందిన యాచారం గగన్ ఎస్జీటీ (సెకండరీ గ్రేడ్ టీచర్) తెలుగు మీడియం విభాగంలో జిల్లా మూడో ర్యాంక్ సాధించాడు. ఈసందర్భంగా ఆయనను ఎమ్మెల్యే సుదర్శన్ తదితరులు సన్మానించారు.

సార్వజనిక్ గణేష్ మండలి సమావేశం

బోధన్‌రూరల్: పట్టణంలో మంగళవారం శ్రీ సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గణేష్ ఉత్సవాల చందాలు, వ్యయాలు సమీక్షించారు. ఈఏడాది రూ.1,52,400లు మిగలగా శ్రీ సార్వజనిక్ శ్వాశత నిధిలో జమచేసినట్లు కమిటీ అధ్యక్షుడు (కౌన్సిలర్) శ్రీకాంత్ పేర్కొన్నారు. కమిటీ ప్రతినిధులు, పట్టణ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో సేవలపై అవగాహన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని బస్టాండ్‌లో మంగళవారం ఆర్టీసీ కార్గో సేవలపై ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అధికారులు పారు, సుధన్, సిబ్బంది పాల్గొన్నారు.

రెండో ప్రయత్నంలోనే టీచర్ కొలువు

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రానికి చెందిన యువకుడు కీని రాకేశ్ డీఎస్సీ ఫలితాల్లో టీచర్ కొలువు సాధించాడు. ఎస్జీటీ తెలుగు మీడియంలో 72.27 మార్కులతో జిల్లాలో 124 ర్యాంకును సాధించాడు. 2017లో మొదటిసారి డీఎస్సీ పరీక్ష రాసి కొద్ది మార్కులతో ఉద్యోగాన్ని మిస్సయ్యాడు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీకి పట్టుదలతో సన్నద్ధం కాగా.. రెండో ప్రయత్నంలో టీచర్ కొలువుకు సులభంగా ఎంపికయ్యాడు.

సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తాం



డొంకేశ్వర్(ఆర్మూర్): మండల రైతుల కోసం త్వరలోనే సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డొంకేశ్వర్ సొసైటీ చైర్మన్ బార్ల భరత్‌రాజ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దసరా లోపు కొనుగోలు కేంద్రం ఏర్పాటవుతుందని, కావునా మండల రైతులు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు సోయాను విక్రయించాలని చైర్మన్ కోరారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	దేవర (తెలుగు) – 9.30, 4.05 10.40, మత్తు వదలరా – 2 (తెలుగు) – 1.05, 7.40
స్క్రీన్-2 –	దేవర(తెలుగు)-11.00, 02.35, 6.10, 9.45
స్క్రీన్-3 –	దేవర (తెలుగు) – 8.00, 11.35, 3.10, 6.45, 10.20
స్క్రీన్-4 –	సత్యం సుందరం- 11.00, 02.40, 6.20, 10.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 1.30 7.30 10.40
స్క్రీన్-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్ -4	సత్యం సుందరం (తెలుగు) – 11.00 2.40 6.20 10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం (తెలుగు)
నటరాజ్	దేవర పార్ట్-1(తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,400	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్	72,335		

– నిజామాబాద్ బిజినెస్